విద్యార్థులు బాగా చదివి ఉత్తములుగా ఎదగాలి

మేడిబావిలో విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు

సికింద్రాబాద్, మార్చి 1: నైటింగేల్ కమ్యూనిటీ బెస్ట్ కేర్ ప్రోగ్రాం ముషీరాబాద్, బైబిల్ హౌస్ రెయిన్బో హోమ్ ప్రోగ్రాంలో భాగంగా పేరెంట్స్ అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డెంటల్ క్యాంప్‌లో డాక్టర్ స్వేత పరీక్షలు చేశారు. ప్రతిరోజు రెండు సార్లు పళ్లను శుభ్రం చేసుకోవాలని చెప్పారు. చిలకలగూడ ఎస్సై ముహమ్మద్ సమీర్ హాజరై మాట్లాడుతూ రెయిన్బో హోమ్స్ వారి సహకారంతో పిల్లలందరూ మంచిగా చదువుకొని ఉత్తమ పౌరులు తయారు కావాలని చెప్పారు. బాల్య వివాహాలు చేయవద్దని చెప్పారు. రేషన్ కిట్స్‌తోపాటు బ్లాంకెట్స్ ఎస్సై చేతులమీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో నైటింగేల్ ఫైనాన్స్ కోఆర్డినేటర్ ఉదయరాణి, పూజిత, కమ్యూనిటీ బేస్ట్ కేర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్స్ జి.రాజు, బి.కళావతి, రామస్వామి, నాగభూషణం, లర్నింగ్ సెంటర్ స్టాఫ్ ఝాన్సీ, మౌనిక, రెయిన్బో ప్రోగ్రాం పేరెంట్స్ చిల్డ్రన్స్ పాల్గొన్నారు.

3న 'మహిళలు - మహారాణులు'

అమీర్పేట్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జెక్‌కాలనీలోని విజయ్ గ్రాండ్యూర్ అపార్ట్మెంట్స్‌లో 'జెక్ కాలనీ మహిళలు-మహారాణులు' పేరుతో కార్యక్రమం జరుగనుంది. శనివారం కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్వాహకులు చింతరెడ్డి ప్రభ, ఎస్.అన్నపూర్ణ (దేవాదాయ శాఖ సహాయ కమిషనర్), భాగ్యలత, కృష్ణవేణి వెల్లడించారు. మాట్లాడుతూ కాలనీ మహిళలంతా కలిసి ఆటపాటలతో పాటు తంబోలా, లక్కీడిప్స్‌తో పాటు ప్రతిభ చాటిన మహిళలను ఘనంగా సత్కరించే కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపారు.

మసీదుల వద్ద ఏర్పాట్లు చేయాలి

● అధికారులను ఆదేశించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



జలమండలి డీజీఎం కార్తీక్‌రెడ్డితో మాట్లాడుతున్న ముషీబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, మార్చి 1: రంజాన్ మాసంలో మసీదుల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జలమండలి, జీహెచ్ఎంసీ, విద్యుత్‌శాఖ, ముషీరాబాద్ పోలీసులు, చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసులతో భోలకపూర్ డివిజన్‌లో ప్రసిద్ధిగాంచిన బడీ మసీదు, బిలాల్ మసీదులతో పాటు ఇతర మసీదులను శనివారం కలిసి ఎమ్మెల్యే గోపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా మసీదు పెద్దలతో ఎమ్మెల్యే మాట్లాడి అక్కడ చేయాల్సిన ఏర్పాట్లు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు చేపడతారన్నారు. వారు సామూహిక ప్రార్థనలు చేసేందుకు మసీదులకు పెద్ద సంఖ్యలో హాజరుకానుండడంతో మసీదుల వద్ద వెంటనే మౌలిక సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, మంచినీటి సౌకర్యం, పారిశుధ్య సమస్య తలెత్తకుండా జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అధికారులు సకాలంలో స్పందించి పనులు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్, జీహెచ్ఎంసీ డీఈ సన్నీ, శానిటరీ సూపర్‌వైజర్ గోవర్ధన్, చిక్కడపల్లి ట్రాఫిక్ ఎస్సై యాదగిరి, ముషీరాబాద్ ఎస్సై ప్రసాద్ రెడ్డి, స్ట్రీట్ లైట్ సూపర్‌వైజర్ బాలు నాయక్, భోలకపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు, పార్టీ రాష్ట్ర నాయకులు షరీఫ్, రహీం, బీఆర్ఎస్ డివిజన్ నాయకులు మొహమ్మద్ అలీ, శంకర్ గౌడ్ ముచ్చకుర్తి ప్రభాకర్, ప్రవీణ్, కేం సాయి, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

పెరుగన్నం.. అభినందనీయం

ఉచిత పెరుగన్నం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్పేట్ మార్చి 1: ప్రతి వేసవిలో 90 రోజుల పాటు బాటసారులకు స్వాంతన కలిగించేలా పెరుగన్నంతో కూడిన మజ్జిగను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌అన్నారు. మోడల్ కాలనీకి చెందిన మానవ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం నుంచి తలపెట్టిన ఉచిత పెరుగన్నం, మజ్జిగ, మంచినీటి పంపిణీ శిబిరాన్ని ఎమ్మెల్యే తలసాని కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ మానవ సేవ ట్రస్టు ప్రతినిధులు దశాబ్ద కాలంగా వేసవిలో బాటసారులకు మిత భోజనాలతోపాటు శ్రేష్టమైన మజ్జిగ ఇస్తుండడం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. శిబిరం 90 రోజులపాటు ప్రతి రోజు 300 మందికి పెరుగన్నం, 600 మందికి మజ్జిగతో పాటు చలివేంద్రం నిరంతరాయంగా కొనసాగుతుందని మేనేజింగ్ ట్రస్టీ దండా బుచ్చిబాబు తెలిపారు. కేవలం వేసవిలోనే కాకుండా దాతల చేయూతతో పలు ప్రభుత్వ ఆసుపత్రుల ఆవరణలో అన్నార్తుల ఆకలి తీర్చేందుకు ఎప్పటికప్పుడు ఉచిత భోజనాలు అందిస్తుండడం ఎంతో గొప్ప కార్యక్రమమని ట్రస్టు ప్రతినిధులు డి. బుచ్చిబాబు, రవీంద్రబాబు రవీంద్రబాబు శశికాంత్ మాచర్‌రావులను ఈ సందర్భంగా అభినందించారు.

ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌యూసీఐ కేంద్ర కమిటీ సభ్యుడు కె.శ్రీధర్

కవాడిగూడ, మార్చి 1: ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఎస్‌యూసీఐ (కమ్యూనిస్టు) పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించారు. ఎస్‌యూసీఐ-సి కేంద్ర కమిటీ సభ్యులు కె.శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ మురహరి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి పి.తేజ, రాష్ట్ర కమిటీ సభ్యులు భరత్, జానీ బాషా, బ్రేక్ త్రూ సొసైటీ రాష్ట్ర ఇన్‌చార్జి గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ధరల పెరుగుదల, విద్య, వైద్యం, ప్రైవేటీకరణ, నిరుద్యోగం, మద్యం, డ్రగ్స్, పోర్నోగ్రఫీ వ్యసనం లాంటి సమస్యలు పెరిగిపోతున్నాయని అన్నారు. మహిళలు చిన్నారులపై అఘాయిత్యాలు, రైతులు కార్మికులపై శ్రమదోపిడీ విపరీతంగా మారిందన్నారు. సంక్షోభ పరిస్థితుల నుంచి ప్రజలను గట్టెక్కించాల్సిన ప్రభుత్వాలు బాధ్యతను విస్మరించాయని మండిపడ్డారు. పెట్టుబడిదారులు, కార్పొరేట్లు, కాంట్రాక్టర్ల ప్రయోజనాలను మాత్రం కాపాడేందుకు పాకులాడుతున్నాయని ఆరోపించారు. ధర్నాలో ఎస్‌యూసీఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

పోస్ట్ కార్డుల ఉద్యమంలో టీ ఉద్యమకారులు

సికింద్రాబాద్, మార్చి1: తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో శనివారం వినూతన నిరసన చేపట్టారు. సీతాఫల్ మండి పోస్ట్ ఆఫీస్ ఆవరణలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి, ఉద్యమకారులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే ప్రకటించాలి అని పోస్ట్ కార్డుల ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జీహెచ్ఎంసీ కన్వీనర్ గుండుదయానంద్ గంగపుత్ర, ప్రధాన కార్యదర్శి జగన్ యాదవ్, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ రమేష్ కురుమ, ఇతర నాయకులు, నాయకురాళ్లు ఎర్ర జ్యోతి, పింకీ, విజయ, రాణి తదితరులు పాల్గొన్నారు.

సీతాఫల్ మండి పోస్ట్ ఆఫీస్ ఎదుట నిరసన చేపట్టిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు

ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు



ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను సన్మానిస్తున్న నిర్వాహకుడు జావిద్, తదితరులు

చిక్కడపల్లి, మార్చి 1: పవిత్ర రంజాన మాస ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఉపవాసాలు చేపట్టిన ముస్లిం సోదరులకు శనివారం శుభాకాంక్షలు తెలిపారు. అశోక్ నగర్లోని బైట్ ఫుడ్ స్క్వేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హాలీమ్ స్టాల్ ను ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహలు ప్రారంభించారు. రంజాన్ మాస ప్రారంభమైన సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠా జయసింహలును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరలకు అతి పవిత్రమైందని అన్నారు. రంజాన్ మసంలో ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని శాఖల అధికారులో సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యమంలో నిర్వాహకుడు జావిద్, ప్రకాశ్ రావు, బీఆర్ఎస్ నాయకుడు శ్యామ్ యాదవ్,. తదితరలు పాల్గొన్నారు.

ఘనంగా రామకృష్ణ పరమహంస జన్మతిథి వేడుకలు

పూజలు నిర్వహిస్తున్న స్వామి బోధమయానంద

కవాడిగూడ, మార్చి 1: రామకృష్ణ పరమహంస తన దివ్యస్పర్శతో కాఠిన్య హృదయాలను ద్రవింప చేయగలిగారని హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద అన్నారు. రామకృష్ణ పరమహంస 190వ జన్మతిథి వేడుకలు దోమలగూడలోని రామకృష్ణ మఠంలో శనివారం కన్నుల పండువగా జరిగాయి. స్వామి బోధమయానంద మాట్లాడుతూ గిరీష్‌చంద్రఘోష్, కేశవ చంద్రసేన్ వంటి ఉద్దండుల జీవితాలు రామకృష్ణుల స్పర్శతో చరితార్థం అయ్యాయని చెప్పారు. స్వామి వివేకానందలో చైతన్య స్థాయిని పెంచి హైందవ సంస్కృతీ వారసత్వాన్ని సమర్థించేలా పరమహంస చేశారన్నారు. బాల వికాస్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శ్రీజ బృందం సంతూర్ వాదన ఆహూతులను ఆధ్యాత్మిక సాగరంలో ముంచెత్తింది.

ఆలయ నిర్మాణ పనులకు సహకారం అందిస్తా

ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నేత గజ్జెల నాగేష్

బొల్లారం, మార్చి 1: కంటోన్మెంట్ రెండో వార్డు పరిధిలోని రసూల్పురలో నూతనంగా నిర్మిస్తున్న మల్లికార్జున ఆలయ నిర్మాణ పనులను బీఆర్ఎస్ సీనియర్ నేత, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న స్వామివారి ఆలయానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భక్తులకు అసౌకర్యం లేకుండా అన్ని వసతులు ఉండేలా నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంగిలి రాజు, శివయాదవ్, మీసాల యాదగిరి, కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

మాదిగ అమరులకు నివాళి

చాచా నెహ్రూ నగర్‌లో మాదిగ అమరులకు నివాళులర్పిస్తున్న నాయకులు

బన్సీలాల్ పేట్ మార్చి 1: ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులుబాసిన మాదిగ అమరవీరులను స్మరిస్తూ ఎమ్మార్పీఎస్ సనత్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మాచర్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో చాచా నెహ్రూనగర్‌లో అమరవీరుల ఫోటోలకు నివాళులర్పించారు. ఎస్సీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డి.సుదర్శన్ బాబు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తూ ఉద్యమంలో కొందరు అసువులుబాసారని అన్నారు. అమరుల త్యాగాల ఫలితంగా నేడు వర్గీకరణ సాధ్యమైందని, వారి ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం నగర ఉపాధ్యక్షుడు కుర్మ మహేందర్, టీవీ వాసుదేవ్, బీఆర్ఎస్ నాయకుడు విజయ్‌శంకర్, సనత్‌నగర్ ఏజేసీ నాయకులు శ్రీకాంత్, మురళి, మిద్దె లింగం, మక్కల రమేశ్, వినోద్, రమేశ్‌బాబు, మక్కల సంపత్, నవీన్, బొర్రా జగదీశ్, శంకరయ్య, రవి, ఉప్పలయ్య నివాళులు అర్పించారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

రవీందర్‌నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్

అమీర్పేట్, మార్చి 1: సనత్‌నగర్ డివిజన్లో రూ.46 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. సనత్‌నగర్ ఎస్ఆర్‌టీ 1 నుంచి 50 వరకు శిథిలమైన రోడ్డు స్థానంలో రూ.32 లక్షల వ్యయంతో.. బీకేగూడా రవీందర్‌నగర్ కాలనీలో రూ.14 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు జీహెచ్ఎంసీ అధికారులతో పాటు బీఆర్ఎస్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సనత్‌నగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సహకారంతో శిథిలావస్థకు చేరిన రోడ్ల నిర్మాణ పనులను చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, రవీందర్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు విజయ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

తల్లీకూతురు అదృశ్యం

శంషాబాద్ రూరల్, మార్చి 1 : తల్లీ కూతురు అదృశ్యమైన ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్దషాపూర్‌కు చెందిన అఖిల(24) తన అత్తతో తరచూ గొడవపడుతుండేది. ఫిబ్రవరి 27న మరోసారి అత్తాకోడలుకు గొడవ జరిగింది. అదే సమయంలో అఖిల తన కూతురును కొడుతుండడంతో ఎందుకు కొడుతున్నావంటూ భర్త మందలించాడు. అదే రోజు మధ్యాహ్నం 3 గంట ల సమయంలో రాజేష్ శంషాబాద్‌కు షాపింగ్‌కు వెళ్లగా, అతడి తల్లి మధ్యా హ్నం 3:30 గంటల సమయంలో పింఛన్ కోసం బయటికెళ్లింది. ఆ సమయంలో అఖిల తన కూతురు తేజస్వినిని తీసుకొని ఇంటి నుంచి వెళ్లి పోయింది. గతంలో కూడా పలుమార్లు ఇలాగే బయటికి వెళ్లి తిరిగి వచ్చేది. కాని రెండు రోజులైనా ఇంటికి రాకపోవడంతో కలత చెందిన భర్త రాజేశ్ అంత టా వెతికినా ఫలితం లేకపోవడంతో శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు పోలీసులు తెలిపారు.

ఉచిత కంటి ఆపరేషన్లు అభినందనీయం

శిబిరంలో కంటి అద్దాలు అందజేస్తున్న ఏసీపీ, ఇన్‌స్పెక్టర్లు, నిర్వాహకులు

అమీర్పేట్, మార్చి 1: నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేస్తూ శంకర నేత్రాలయం అధినేత డాక్టర్ ఎస్.రవీందర్‌గౌడ్ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని ఎస్ఆర్ నగర్ ఏసీపీ పి.వెంకటరమణ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సనత్ నగర్, సంకేత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బల్కంపేట శంకర నేత్రాలయ చేయూతతో శనివారం సనత్‌నగర్ వెజిటేబుల్ మార్కెట్ సమీపంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. దాదాపు 700 మందికి కంటి వైద్య పరీక్షలు జరగగా దాదాపు 500 మందికి పైగా ఉచితంగా కంటి అద్దాలు అందుకున్నారు. 30 మందికి కంటి చూపు సమస్య తీవ్రంగా మారడంతో త్వరలోనే శంకర నేత్రాలయంలో శస్త్ర చికిత్స చేయనున్నారు. డాక్టర్ రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు నియోజకవర్గాన్ని దత్తత తీసుకోసుకున్నట్లు తెలిపారు. ఎస్ఆర్‌నగర్ ఏసీపీ వెంకటరమణ, సీఐ శ్రీనివాసులు, లయన్స్ క్లబ్ పూర్వ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఓబుల్‌రెడ్డి, లయన్స్ క్లబ్ సనత్‌నగర్ అధ్యక్షుడు రామశాస్త్రి, సంకేత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మురళి ఫణి పలువురికి కంటి అద్దాలు అందజేశారు.

మాదిగ అమరుల కుటుంబాలను ఆదుకోవాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 1: తెలంగాణ ఉద్యమ అమరుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకున్నట్లుగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అసువులు బాసిన మాదిగ అమరుల కుటుంబాలను తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కోరారు. మాదిగ అమరవీరులకు పార్సిగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో నివాళులర్పించారు. అనంతరం ఓయూ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన సంస్మరణ సభకు మందకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ట్యాంక్‌బండ్ జలదృశ్యం వద్ద తెలంగాణ అమరవీరులకు స్మారక స్థూపం నిర్మించినట్టుగా మాదిగ అమరవీరులకు నగరంలో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించి స్థూపంతో పాటు మ్యూజియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం న్యాయమైందని, అందుకే అన్ని రాజకీయ వర్గాలు సమర్థించాయన్నారు. అన్ని రాజకీయ పక్షాలతో పాటు దళితుల్లో 59 కులాల్లో 58 కులాలు వర్గీకరణ కోరుకుంటున్నాయని చెప్పారు. సమాజంలో ఉండే అన్ని వర్గాలు వర్గీకరణ ఉద్యమాన్ని బలపరిచాయన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ న్యాయబద్ధమైనది కాబట్టే తమ ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా పోరాడిన వీరులు మాదిగ అమరవీరులని అన్నారు. తెలంగాణలో శాస్త్రీయబద్ధంగా వర్గీకరణ చట్టం తేవాలని ఈ నెల 4వ నుంచి 10వ తేదీ వరకు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. షమీం అక్తర్ రిపోర్టులో ఉన్న తప్పులను సరిదిద్దాలని కోరారు. మంత్రివర్గ విస్తరణలో ఇద్దరు మాదిగలకు మంత్రి పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్నట్లుగా వర్గీకరణను ఏబీసీడీలుగా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వెంకటేష్ నేత, తెలంగాణ క్రాంతి దళ్ పృథ్వీరాజ్ యాదవ్, తెలంగాణ విఠల్, ఇస్మాయిల్, మిట్టపల్లి సురేందర్, దరువు ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పెన్షన్ సమస్యలు పరిష్కరించాలి

చిక్కడపల్లి, మార్చి3: పెండింగ్‌లో ఉన్న పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జి.దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 14 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని ఆయన మండిపడ్డారు. పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా 2003 నుండి పెండింగ్లో ఉన్న ఐదు డీఏలు వెంటనే ప్రకటించాలని అన్నారు. ప్రభుత్వ కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదురహిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ సి.చంద్రశేఖర్, కోశాధికారి పెంటయ్య, ఆర్.సీతారామయ్య, విశ్వనాథం, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్యామ్‌రావు, పైడిపల్లి శరత్‌బాబు, శంకర్‌రెడ్డి, గంగారెడ్డి, బక్కారెడ్డి, ప్రహ్లాద రావు, రవీందర్ రెడ్డి, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

మారేడ్‌పల్లి, మార్చి 1: రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బీబీనగర్-ఘట్కేసర్ రైల్వే స్టేషన్ల మధ్య శనివారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే పోలీస్‌లు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఎరుపు రంగు టీ షర్ట్, మెరూన్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

మారేడ్‌పల్లి, మార్చి 1: సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో అనారోగ్యంతో మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంలో గుర్తుతెలియని వ్యక్తి అనారోగ్యంతో చనిపోయాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి వయసు 50 నుంచి 55 ఏండ్లు ఉంటాయని పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ముగ్గురిపై కేసు

బంజారాహిల్స్: గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. యూసుఫ్‌గూడ ఎల్ఎన్‌నగర్‌లో గంజాయి సేవిస్తున్నారన్న సమాచారం మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు శుక్రవారం రాత్రి దాడులు నిర్వహించారు. ఎల్ఎన్‌నగర్‌కు చెందిన వ్యాపారి మ హ్మద్ అక్రమ్ అహ్మద్(33), కార్మికనగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ మహ్మద్ రహీమ్ అలియాస్ దమ్ బాబా(27), యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్‌కు చెందిన హోటల్ ఉద్యోగి మహ్మద్ మజర్ అలియాస్ మజ్జా(33) అనే వ్యక్తులు గంజాయి సేవిస్తునట్లు గుర్తించిన పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. వారిపై ఎన్‌డీపీఎస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బస్తీల్లో సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

అమీర్పేట్ మార్చి 1: రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమవుతున్న ఈ దశలో, బీకే గూడా మసీదు బస్తీలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉండిపోవడం నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అమీర్పేట్ మాజీ కార్పొరేటర్ శేషు కుమారి పేర్కొన్నారు. ముస్లిం సోదరులు నమాజు చేసుకునేందుకు వచ్చే మసీదుల వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. ప్రత్యేకించి గత దశాబ్ద కాలంలో ముస్లిం సోదరులు ఎన్నడు ఇంతటి ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కోలేదన్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముస్లిం సోదరులకు ఇబ్బందులు కలగకుండా ఉపవాస దీక్షలకు ముందే సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి మసీదుల వద్ద పారిశుధ్యం, డ్రైనేజీ వంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించే వారిని గుర్తు చేశారు. ఆదివారం నుండి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమవుతున్న బీకే కూడా మసీదు వద్ద డ్రైనేజీ సమస్యతో పాటు తీవ్ర రూపం దాల్చిన పారిశుధ్య సమస్యలను పరిశీలించాలని కోరుతూ బీకే గూడ మసీదు బస్తీ ప్రతినిధులు ఇటీవల ఎమ్మెల్యే తలసానిని కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు శేషుకుమారి శనివారం బీఆర్ఎస్ న